# దక్షాస్

# ఆరోగ్య కేంద్రం పేదలకు వరం

dakshas

-బి.వి.రమణ

ఈ రోజుల్లో ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన వ్యయప్రయాసలు అంతకంతకు తలకుమించిన భారంగా తయారవుతున్నాయనే విషయం అందరికీ తెలిసినదే. ముఖ్యంగా ఆర్థికస్థోమత అంతగా లేని బీద, మధ్యతరగతివారికి చవకగా ఆరోగ్యసేవలు అందుబాటులో ఉండటం లేదు. దేశవ్యాప్తంగా ఉన్న వైద్యుల కొరత, అరుదుగా కనిపించే విశ్వసనీయమైన డయాగ్నస్టిక్ సెంటర్లు, మందులూ, ఫిజియోథెరపీ, శస్త్రచికిత్సలూ అందుబాటు ధరల్లో లభించకపోవటంలాంటి అనేక వైద్యపరమైన సమస్యల్ని ప్రజానీకం ఎదుర్కుంటోంది. మన దేశంలో 2011-12లలో సుమారు ఐదున్నర కోట్లమంది ప్రజలు వైద్యపరమైన ఖర్చుల పెను భారంతో కృంగిపోయారని ఒక అంచనా.

పై కారణాల దృష్ట్యా సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా పేద, మధ్యతరగతివారికి ఊరట కలిగించే ముఖ్య ఉద్దేశంతో హైదరాబాద్ నగరంలో ఉన్న 'శర్మ ఛారిటబుల్ ట్రస్ట్' వారు 'దక్షాస్' అనే కేంద్రాల్ని ప్రారంభించి జంటనగరాల్లో నడుపుతున్నారు. ఈ కేంద్రాల్లో అత్యాధునికమైన (స్టేట్ ఆఫ్ ది ఆర్ట్) సాధారణ (అండ్ ఎమర్జెన్సీ కాని) ఎముకల వైద్య చికిత్సలను అందిస్తారు. 'దక్షాస్' సంస్థ రామకృష్ణమఠంవారి వివేకానంద ఆరోగ్య కేంద్రంలో ఆవిర్భవించి గత రెండు సంవత్సరాలుగా ఎదుగుతూ వస్తోంది. ఈ వైద్య కేంద్రం వారి 'ఎముకలు మరియు కీళ్ళ క్లినిక్' వారంలో ఆరురోజులపాటు సేవల్ని అందిస్తోంది. అలా ప్రారంభమైన 'దక్షాస్' ప్రస్తుతం మరో రెండు కేంద్రాలకు కూడా విస్తరించింది. ఈ రెండు కేంద్రాల్లో నెలకు అదనంగా 2,600 మందికి వైద్యసేవలు, 60 మందికి ఆపరేషన్లు, రోగుల ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా సేవలు అందిస్తున్నారు. అంబర్‌పేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రం (అర్బన్ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్)లో ఉన్న 'దక్షాస్ పెయిన్ క్లినిక్'లో ఈ సేవల్ని ఉచితంగా అందిస్తున్నారు. ఈ పథకాన్ని తెలంగాణా ప్రభుత్వ ప్రోత్సాహంతో పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టారు.

జంట నగరాల్లోని వీరి మూడవ కేంద్రాన్ని పురానా పూల్ వద్దనున్న హుస్సైనీ ఆలంలో MEDS హాస్పిటల్లో నడుపుతున్నారు. ఇక్కడ అతి తక్కువ ధరలకే సబ్సిడీ పద్ధతి మీద వైద్య సేవల్ని అందిస్తున్నారు. రోగులు నామ మాత్రపు ఖర్చులు భరిస్తే చాలు.

ఈ సంవత్సరాంతంలోగా 'అందరికీ అందుబాటులో ఉండే సురక్షిత శస్త్ర చికిత్స పథకం' (యూనివర్సల్ యాక్సిస్ టు సేఫ్ సర్జరీ ప్రోగ్రాం) కింద మరో తొమ్మిది కేంద్రాల్ని స్థాపించాలని 'దక్షాస్' ఆశిస్తోంది. అయితే జంటనగరాల్లోని అన్ని 'దక్షాస్' కేంద్రాలను సమన్వయపరిచి, ఒకే ప్రాంగణం


ఫిజియోథెరపీ క్యాంప్